గీతాజ్యోతి శ్లోకాలు 9 నుంచి 16 వరకు
తెలుగు పద్యాలు రాసినది
కీ/ శే / శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు గారు
(తెలుగు గీతలు నుంచి)

శ్రీ కృష్ణుడు నిజమైన భగవంతుడు-
మనందరి గురించి ఆయనకే తెలుసు.

**4.5 (9)**

బహూని మే వ్యతీతాని జన్మాని తవ చార్జున |
తాన్యహం వేద సర్వాణి న త్వం వేత్థ పరంతప! ||

ఏను నీవును బహుజన్మ లెత్తినాము
నాదు పూర్వ జన్మమ్ములు నాకుదెలియు
నీకు దెలియవు జన్మలు నీవు నెన్ని
యెత్తి యున్నావొ జగతిని బొత్తిగాను.

ఆదిదేవుడి అవతారమూ, ఆచరణా
ఆర్తుల సముద్ధరణకే.

**4.9 (10)**

జన్మ కర్మ చ మే దివ్యం ఏవం యో వేత్తి తత్త్వతః |
త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున ||

దివ్యమైన నా జన్మము దివ్యమైన
నాదు కర్మ కలాపము నంతదెదెలియ
జన్మలే దతనికి ముందు, చావు వెనుక
నన్ను జేరును తిన్నగా నమ్ము పార్థ!

Document Produced by deskPDF Unregistered :: http://www.docudesk.com

ఫల స్పృహతో చేసే ఏపనైనా పట్టి భందించేదే.

4.14(11)

న మాం కర్మాణి లిమ్పన్తి న మే కర్మ ఫలే స్పృహా|
ఇతి మాం యోఽభి జానాతి కర్మభి ర్నస బధ్యతే ||

ఎట్టి కర్మలెపుడు నన్ను గట్టబోవు
పనులు జేయనుగద నేను ఫలముగోరి
అట్టి నన్ను దెలిసి కొన్నయట్టివాని
నెట్టి కర్మము లెప్పట్టు కట్ట లేవు.

ఫాపాల పుట్టవే అయినా పరమాత్మ ప్రేమతో
పవిత్రుడివి కమ్ము.

4.36(12)

అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః |
సర్వం జ్ఞాన ప్లవేనైన వృజినం సంతరిష్యసి ||

పాపులందు నీవు పరమ పాపివైన
దిగులు చెందంగ బనిలేదు దిక్కులేక,
నాణ్యమైనట్టి నీకొక జ్ఞాననౌక
పాప జలధిని దాటించ పదిలపడగ.

జ్ఞాన ఖడ్గంతో అజ్ఞానపు తుప్పలను
తెగనరికివేయి.

4.42(13)

తస్మాదజ్ఞాన సంభూతం హృతస్థం జ్ఞానాసినాత్మనా |
ఛిత్వైనం సంశయం యోగం ఆతిష్ఠోత్తిష్ఠ భారత! ||

నీదు హృదిలోని శంకల నిస్పృహలను
జ్ఞాన ఖడ్గంబుచేతను నరికివేసి

Document Produced by deskPDF Unregistered :: http://www.docudesk.com

సుస్థిరమగు యోగమ్ముల శుద్ధిగనుచు
యుద్ధమును జేయ నీపింక సిద్ధమగుము.

తామరాకు చెప్పే పాఠం.

5.10 (14)

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః |
లిప్యతే న స పాపేన పద్మపత్ర మివాంభసా ||

ఫలము పరమాత్మునకు సమర్పణముజేసి
కర్మములజేయ వానిని గట్టబోవు,
పాపపంకిల మంటదు వానికెపుడు
తామరాకును నీరమ్ము తడుపునటుల.

పీడనితోడు- వాడని మనస్సు.

6.5 (15)

ఉద్ధరే దాత్మనాఽ త్మానం నాత్మన మవసాదయేత్ |
ఆత్మైవ హి ఆత్మనో బంధుః ఆత్మైన రిపురాత్మనః ||

నీవు నిన్నుద్ధరించుకో నీతికలిగి
పతనమగుట నీ చేతిలో పనియొసుమ్మ
ఆత్మ నీకు మిత్రుండెట్లొ యటుల నీకు
పరమ శత్రువు కూడను పార్ధపినుమ.

ఆత్మలలో లేవు తేడాలు- అంతరంగాలలోనే.

6.9(16)

సుహృ న్మిత్రా ర్యుదాసీన మధ్యస్థ ద్వేష్య బంధుషు |
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధి ర్విశిష్యతే ||

తనదు బంధు మిత్రులయందు, తనదురిపుల
మీద, నన్యుల దుష్టుల మీద, సాధు
వర్తనులయందు, సమహిత వర్తనుండు

Document Produced by deskPDF Unregistered :: http://www.docudesk.com

యోగసిద్ధిని బొందిన యోగివరుడు.

29th Sept 2005

Document Produced by deskPDF Unregistered :: http://www.docudesk.com